ఎమ్మెల్సీ కవితతో కలిసి మొక్కు చెల్లించిన బీఆర్ఎస్ నేత

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవితతో కలిసి మొక్కులు

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 30 : మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుల్ల జగన్ గౌడ్ నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం సీహెచ్ కొండూరు గ్రామంలోని లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవితతో కలిసి సోమవారం మొక్కు చెల్లించుకున్నాడు. గత జూన్‌లో జరిగిన ఆలయ వార్షికోత్సవంలో జగన్‌గౌడ్ పాల్గొని, 'ఈడీ కేసులను ఛేదించి ఎమ్మెల్సీ కవిత జైలు నుంచి సురక్షితంగా బయటకు రావాలని' కోరుకున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న కవితతో కలిసి జగన్‌గౌడ్ కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి లక్ష్మీనృసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు డాకూరి వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో పద్మారావు

అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో, అటవీ సిబ్బంది

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని రంగా రావుపేట శివారు అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తున్న ఆనావాళ్ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఇన్‌చార్జి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పద్మారావు తెలిపారు. రంగారావుపేట శివారు తాతమ్మగుడి సమీపంలోని ఓ ఫామ్‌హౌస్ వద్ద గల పెంపుడు కుక్క ఏదో జంతువు వేటలో చనిపోగా, దాని కళేబరంతో పాటు అక్కడున్న పాదముద్రలను గుర్తించిన గ్రామస్తులు అటవీ సిబ్బందికి సమాచారమివ్వగా, బీట్ ఆఫీసర్ సత్తార్ ఆదివారం పరిశీలించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం ఘటనా స్థలాన్ని ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో పరిశీలించారు. అక్కడ కుక్క కళేబరం లేకపోవడంతో మళ్లీ చిరుత వచ్చి తీసుకెళ్లి ఉండవచ్చన్న అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేశారు. దీంతో అక్కడున్న పాదముద్రలను ఆయన పరిశీలించారు. రంగారావుపేట అటవీ ప్రాంతం, నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి అటవీ ప్రాంతం కలిసే ఉండడం వల్ల చిరుతలు సంచరించే అవకాశాలున్నట్లు తెలిపారు. అలాగే చిరుత ఎప్పుడూ ఒకేచోట ఉండదని, మరో చోటుకు వెళ్తుందన్నారు. అయితే ఈ ప్రాంతంలో చిరుత సంచరిస్తున్నట్లు అక్కడక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. చుట్టు పక్కల ప్రజలు సైతం చీకటి పడకముందే ఇళ్లలోకి చేరుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ చైతన్య, బీట్ ఆఫీసర్ సత్తర్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

కన్నవాళ్లను గెంటేసిన కొడుకు.. ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధ తల్లిదండ్రులు, కేసు నమోదు

ఫిర్యాదు తీసుకుంటున్న అధికారి

జగిత్యాల, డిసెంబర్ 30 : కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్నవారిని వదిలించుకుంటున్నారు. గొల్లపల్లి మండలకేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు జేరిపోతుల అంజయ్య (72), వజ్రమ్మ(70)లను వారు అప్పు లు చేసి, కట్టిన ఇంటిలో నుంచి చిన్న కొడుకు శ్రీరామ్ గెంటివేశాడని, బలవంతంగా వారు నివసిస్తున్న ఇంటిని చిన్న కొడుకు తన పేరిట మార్పు చేయించుకున్నాడని, ఎలాంటి పోషణ ఖర్చులు ఇవ్వడం లేదని జిల్లా కేంద్రానికి వచ్చి సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తాము తమ చిన్న కొడుకు కోసం అప్పు తెచ్చిన రూ. 5 లక్షల 90వేలు సైతం అతను కట్టడం లేదని, చిన్నకొడుకు, కోడలు తరుచుగా హింసలకు గురిచేసున్నారని ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ), సెక్షన్ 4(1),సెక్షన్ 24ల కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ సభ్యుడు ప్రకాశ్ రావు, సంరక్షణ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

రాష్ట్రస్థాయి పోటీలకు నిశిత్ ఎంపిక

మేడిపల్లి, డిశంబర్ 30 : భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బొజ్జ నిశిత్ సీఎం కప్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, పీఈటీ కిశోర్ సోమవారం తెలిపారు. జిల్లాస్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నిశిత్‌ను మాజీ సర్పంచ్‌లు కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డి, కాటిపల్లి జగన్‌రెడ్డి, భూమేశ్‌గౌడ్, ఆనంద్‌కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, నాయకులు ఎండీ సయ్యద్ గ్రామస్తులు అభినందించారు.

సమ్మె నోటీస్ అందజేసిన పంచాయతీ కార్మికులు

పెగడపల్లి, డిసెంబర్ 30 : మండలానికి చెందిన అన్ని పంచాయతీల కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం జనవరి 4 నుంచి సమ్మె చేస్తున్నట్లు సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్‌కు తమ సమ్మె నోటీస్ అందజేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు వేతనాలు పెంచాలని, అలాగే బిల్ కలెక్టర్, కారోబార్‌కు ప్రత్యేక గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తూ, తమ సమ్మె నోటీస్‌ను మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తుమని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు గంగాధర్, స్వామి, సత్తయ్య, ప్రభాకర్, పర్శరాం, మల్లయ్య, రాజు, చెంద్రయ్య, నర్సయ్య, రవి, నర్సయ్య, లచ్చయ్య తదితరులున్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి, డిసెంబర్ 30: ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, సమస్యల పరిస్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజవాణిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఏంఈవో సులోచన, ఏవో శ్రీకాంత్, ఏపీఎం సమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుబద్ర, ఏపీవో అనిల్‌కుమార్ తదితరులున్నారు.

సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- కలెక్టర్ బీ సత్యప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదులు 32

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వ్యక్తి

జగిత్యాల, డిసెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బీఎస్ లత, గౌతమ్ రెడ్డి కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాగా, ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మా నాన్నకు న్యాయం చేయండి.. సారూ..

శ్రీవత్సవ, సాయి వైష్ణవి

మాది చర్లపల్లి గ్రామం, వెల్గటూర్ మండలం. మా నాన్న బండి తిరుపతి వ్యవసాయం చేస్తున్నాడు. మా తాత అయిన బండి మల్లయ్య సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, తాత రిటైర్ అయిన సందర్భంలో వచ్చిన డబ్బులను తిరుపతి వాడుకున్నాడని, మా బాబాయి, నానమ్మలు తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిందలు వేస్తున్నారు. అలాగే తిరుపతికి సంబంధించిన వ్యవసాయ భూమిని బాబాయి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదే విషయమై వెల్గటూర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా కేసు నమోదు చేసుకోలేదు. మా బాబాయి మా నాన్న తిరుపతి మీద పెట్టిన కేసు తీసుకున్నారు. ఈ విషయంలో అన్యాయంగా మా నాన్నను వేదిస్తున్న నానమ్మ, మా బాబాయిల నుంచి న్యాయం జరిగేలా చూడాలి. నాన్న ఆత్మహత్యయత్నానికి పాల్పడడం జరిగిందని, చిన్న పిల్లలమైన మాకు ఇబ్బందులు వస్తున్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు.

సీజ్ చేసిన వెంటనే హోటళ్లు చాలూ..

జిల్లాలో కల్తీ ఆహారం విక్రయిస్తున్నారనే సమాచారం ఉంటే చాలు వెంటనే హోటల్‌ను సీజ్ చేస్తారు. కానీ, వెంటనే తెరుచుకుంటాయి, వీటన్నింటికి కారణం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వైఖరి కారణ మంటూ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షుడు నక్క గంగా రాం ఆరోపిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బాధ్యత జిల్లాలోని హోటళ్లు, కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లలో తనఖీలు చేయాలి. కానీ, ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీలు జరగవు. ఒకవేళ కల్తీ ఆహారం విషయంలో ఫిర్యాదు చేస్తే, సీజ్ చేసిన వెంటనే సాయంత్రం మళ్లీ ఆ హోటల్ తెరిచి ఉంటుందని, దీంతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారుల జేబులు నిండుతున్నాయని, సామాన్యుల ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫిర్యాదు చేశాడు.

నక్క గంగారాం, హ్యుమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షుడు



ఒంటి కాలిపై నిలుచోని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

జగిత్యాల, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, వెంటనే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయపరమైన డి మాండ్లు నెరవేరే దాకా వారికి అండగా నిలుస్తామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తు న్న నిరవధిక సమ్మె 21వ రోజుకి చేరింది, విద్యా శాఖలో 15 ఏండ్ల నుంచి పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని ఉద్యోగులంతా ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు.

కళాశాలను సందర్శించిన జిల్లా అధికారి

కొడిమ్యాల, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్‌ను సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరశీలించి, విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విద్య నేర్పిన గురువులతో జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు

పెగడపల్లి, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో సోమవారం 1996-97 విద్యా సంవత్సరం 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 28 సంవత్సరాల అనంతరం కలుసుకున్న మిత్రులు తమ చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు రాజు, విజయ్, హరిగోపాల్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, గణేశ్, అంజలీధర్, సత్యంరావు, శ్రీకర్‌రావు, వంకర్, రవి, సతీష్, అనిల్, స్వప్న, శైలజ, ఉమారణి, శ్రీలత, సరిత, సుజాత తదితరులున్నారు.

మహిళలపై లైంగిక వేధింపులపై చర్యలు

ఫిర్యాదుల పెట్టెను ప్రారంభిస్తున్న తహీసల్దార్

రాయికల్, డిసెంబరు 30 : మహిళలకు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ ఖయ్యూం అన్నారు. రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో మహిళల వేధింపుల ఫిర్యాదుల పెట్టెను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మహిళలకు బంధుమిత్రులలో లైంగిక వేధింపులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ కాకుండా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను వినియోగించుకోవాలన్నారు. ఈ విషయంలో ఎలాంటి సమస్య వచ్చినా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ ఎస్సై స్వప్న, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మావతి, రాధ, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, రికార్డు అసిస్టెంట్ గంగజల, సీనియర్ అసిస్టెంట్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కోరుట్ల రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందరమ్మ ఇండ్ల సర్వే సోమ వారం కొనసాగుతుంది. ఈ మేర కు సర్పరాజ్‌పూర్, మాదాపూ ర్, కల్లూరు, ఐలాపూర్ గ్రామాల్లో ఇందరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీ వో వొదల రామకృష్ణ పరిశీలించి, సర్వేను పకడ్బందీగా చేపట్టి డాటాను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని పలు సూచనలిచ్చారు.

కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

మల్లాపూర్, డిసెంబర్ 30: మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన అన్నపు వెంకటేశ్ ఇటీవల మృతి చెందాడు. కాగా, వారి కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన కొంత మంది దాతలు కలిసి రూ. 21,616 నగదుతో పాటు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బైన ప్రశాంత్, బొగే శ్రీనివాస్, తోట శ్రీనివాస్, వేముల నరేశ్, బియ్యం సురేశ్, దేశాయ్, తిరుపతి పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..

కోరుట్ల రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని వెంకటాపూర్ గ్రామశివారులోని వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ హనుమాన్ భక్త బృందం సభ్యులు కోరుట్ల పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ హనుమాన్ భక్త బృందం సభ్యులు ఉన్నారు.

ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలి: డీఎస్పీ

మెట్‌పల్లి, డిసెంబర్ 30 : నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ రాములు సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా రోడ్లపై కేక్‌లు కట్ చేయడం, నినాదాల చేయడం, మద్యం తాగి వాహనాలు నడిపినా చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

సారంగాపూర్, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని బీర్‌పూర్ ఎస్ఐ కుమార స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెపారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వెల్గటూర్, డిసెంబర్ 30 : నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు యువత ముందస్తుగా డిసెంబర్ 31న నిర్వహించుకునే వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై ఉమాసాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనర్లకు బైక్‌లు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు పెడతాం అని హెచ్చరించారు.

దళితులపై దాడులను అరికట్టాలి

జగిత్యాల, డిసెంబర్ 30 : పార్లమెంట్‌లో అంబేద్కర్‌ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పదవి నుంచి తప్పుకోవాలని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ రావు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కో-కన్వీనర్ ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి నాయక్, నాయకులు ఎంఏ దరి, వెంకటచారి, శేఖర్, పోచయ్య, మల్లవ్వ, రాజేశం, సత్తయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం నియామకం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని సర్వే ల్యాండ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దుర్గా ప్రసాద్, కార్యదర్శిగా నవీన్‌కుమార్, కోశాధికారిగా జితేందర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మహసీబుద్దీన్ మోయిజ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డు డిపార్ట్మెంట్‌లోని ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఐ విఠల్‌రావు, శ్రీనివాస్, కోరుట్ల యూనిట్ అధ్యక్షుడు కుమారస్వామి, గంగనర్సయ్య, మమత, దేవరావు, ఉమారాణి, పరమేశ్, తిరుపతి ఉద్యోగులు పాల్గొన్నారు.

స్పేస్ సైన్స్ ఒలింపియాడ్‌లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 30 : బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఒలింపియాడ్‌లో జగిత్యాల పట్టణంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపి, బహుమతులు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ నవీన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, గడ్డం రాణిరెడ్డి, సమత తెలిపారు. ఈ సందర్భంగా ఐఎస్ఆర్‌వో, ఐఐఎస్‌టీ, ఐఐఎస్‌సీలకు చెందిన పలువురు సైంటిస్టులు విద్యార్థుల కోసం పలు వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు వారు తెలిపారు. పద్మభూషణ్ డాక్టర్ బీఎన్ నరేశ్ (ఇస్రో సైంటిస్ట్) విద్యార్థులను ఉద్దేశించి స్పేస్ టెక్నాలజీలో ఉండే అవకాశాలు, ఆవిష్కరణలపై వివరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రసాద తయారీ మిషన్ కోసం విరాళం అందజేత

మల్యాల,డిశంబర్ 30: కొండగట్టు అంజన్న ఆలయంలో లడ్డూ, పులిహోర తయారు చేసేందుకు అవసరమగు యంత్రాన్ని కొనుగోలు చేసేందుకు సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లికి చెందిన పీచర్ల శ్రీహర్ష-ఐశ్వర్య, రాజ్యలక్ష్మి భక్తులు ఆలయ అధికారులకు రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణ, మారుతీప్రసాద్, జితేందర్ ఉన్నారు.

ఆలయానికి విరాళం..

కొడిమ్యాల, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన బీ లక్ష్మీనారాయణ-ఉమ దంపతులు సోమవారం రూ. 25 వేల 116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు అందచేయగా, లక్ష్మీనారాయణ దంపతులకు స్వామివారిని దర్శింప చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇద్దరి నిందితుల అరెస్ట్

మెట్‌పల్లి, డిసెంబర్ 30 : మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని ఓ మామిడి తోట వద్ద విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి కారణమైన అదే గ్రామానికి చెందిన బైరి లక్ష్మీనర్సయ్య, జంగిటి పెద్ద నర్సయ్య అనే ఇద్దరి నిందితులను సోమవారం అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న బైరి లక్ష్మీనర్సయ్య తన మామిడి తోట నుంచి తన పొలంలోకి అడవి పందులు రాకుండా మరో నలుగురితో కలిసి కరెంటు పెట్టించి ఉంచగా అందులో నవీన్ కరెంటు షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కరెంట్ షాక్‌తో నవీన్ మృతికి కారణమైన బైరీ లక్ష్మీనర్సయ్య, జంగిటి పెద్ద నర్సయ్యను అరెస్ట్ చేసి, వారి నుంచి కరెంట్ తీగ, రెండు మోటర్ల సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పశువైద్యాధికారి

జగిత్యాల టవర్ సర్కిల్, డిసెంబర్ 30 : ఇటీవల మండల పశువైద్యాధికారి మనీషా పటేల్ కిసాన్ సేవా రత్న జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బీ నరేశ్‌తో కలిశారు. అధికారులతో పాటు జిల్లాలో పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీషా పటేల్ మాట్లాడుతూ ఎల్లవేళలా సహకారం అందిస్తూ నాకు ప్రోత్సాహం అందించిన జిల్లా అధికారులకు, నా తోటి అధికార్లకు, సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్‌ను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల, డిసెంబర్ 30 : నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శివశంకర్‌ను హైదరాబాద్‌లో సోమవారం వారి కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిశారు. జాతీయ రహదార